
MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

మన అంకుశం


సంచలన సాయంకాలం దినపత్రిక

ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 6 | సంచిక : 125 | శుక్రవారం 28 ఆగస్టు 2026 | పేజీలు : 4 | వెల : 3/-




# అనంతలో 30న సీఎం చంద్రబాబు

# పర్యటన



## చంద్రబాబు నాయుడు పర్యటన ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టండి

## జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్..

## సీఎం పర్యటించనున్న ప్రదేశాలలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టండి..

## జిల్లా ఎస్పీ పి.జగదీష్..



**అంకుశం న్యూస్అనంతపురం, ఆగస్టు 28 :**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటించే ప్రాంతాలలో అడ్వాన్స్ సెక్యూరిటీ లైజన్ (ఏఎస్ఎల్) నిర్వహించి ఏర్పాట్లను పరిశీలించారు. ఈనెల 30వ తేదీన గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అనంతపురం జిల్లా పర్యటనకు రానున్న నేపథ్యంలో శుక్రవారం సాయంత్రం అనంతపురం నగరంలోని శిల్పారామం, బళ్లారి రోడ్డులోని ఎంవైఆర్ కళ్యాణ మండపం వద్ద జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, జిల్లా ఎస్పీ పి.జగదీష్ వారు ఆర్టీసీ రీజనల్ చైర్మన్ పూల నాగరాజు, ఎస్టీ కమిషన్ సభ్యులు వెంకటప్ప, ఎడిసిసి బ్యాంకు చైర్మన్ కేశవరెడ్డి, తదితరులతో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా అడ్వాన్స్ సెక్యూరిటీ లైజన్ (ఏఎస్ఎల్) నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం కాన్వాయ్ కి సంబంధించిన రూట్ ను పరిశీలించారు. హెలిప్యాడ్, ఎంవైఆర్ కళ్యాణ మండపం ప్రాంతాన్ని, పార్కింగ్ స్థలాలు వద్ద బందోబస్తు మరియు భద్రత ఏర్పాట్లను సమీక్షించి అధికారులకు జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీలు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని ఆదేశించారు. ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లు ఉండరాదన్నారు. అవసరమైన చోట బ్యారీకేడ్ లను ఏర్పాటు చేయించాలన్నారు. హెలిప్యాడ్ లో విఐపీలు కూర్చునేందుకు వీలుగా ఏర్పాట్లు చేపట్టాలని, సంబంధిత శాఖల అధికారులు వారికి కేటాయించిన - మిగతా 2లో

# తెలంగాణ కుటుంబాలకు ఊరట.. తగ్గనున్న పన్ను భారం!

**జీఎస్టీ 2.0తో తెలంగాణ కుటుంబాలపై పన్ను భారం తగ్గే అవకాశం**

**ఆహార పదార్థాలపై పన్ను రేటు గణనీయంగా తగ్గుతుందని అంచనా**

**ప్రస్తుతం 10.4 శాతంగా ఉన్న పన్ను భారం 7.1 శాతానికి పడిపోయే సూచనలు**




**హైదారాబాద్**

ప్రతిపాదిత జీఎస్టీ 2.0 విధానం అమల్లోకి వస్తే తెలంగాణలోని కుటుంబాలపై పన్ను భారం తగ్గే అవకాశం ఉందని సెంటర్ ఫర్ ఎకనామిక్ అండ్ సోషల్ స్టడీస్ (సీఈఎస్ఎస్) తన అధ్యయనంలో వెల్లడించింది. అయితే, ఈ విధానం ప్రజల వద్ద అదనపు నగదును మిగిల్చే కంటే, పెరుగుతున్న ద్రవ్యోల్బణం నుంచి వారికి పాక్షిక రక్షణ కల్పించేందుకే ఎక్కువగా దోహదపడుతుందని నివేదిక స్పష్టం చేసింది. సెస్ అంచనాల ప్రకారం, జీఎస్టీ 2.0 అమలైతే తెలంగాణ కుటుంబాలపై ప్రస్తుతం 5.4 శాతం నుంచి 10.4 శాతంగా ఉన్న పన్ను భారం, 3.9 శాతం నుంచి 7.1 శాతానికి తగ్గే అవకాశం ఉంది. ముఖ్యంగా ఆహార పదార్థాలపై పన్ను భారం గణనీయంగా తగ్గుతుందని ఈ అధ్యయనం పేర్కొంది. ఆహారం వస్తువులపై - మిగతా 3లో

# అర్హులైన పేదలందరికీ

# ఇందిరమ్మ ఇళ్లు



- అర్హులైన పేదలకు నిష్పక్షపాతంగా ఇందిరమ్మ ఇళ్లు
- జీహెచ్ఎంసీ పరిధిలో లాటరీ పద్ధతిలో లబ్ధిదారుల ఎంపిక
- మొదటి విడతలో 7,350 ఇళ్ల కేటాయింపు ప్రక్రియ
- 10 రోజుల్లో రెండో విడత లబ్ధిదారుల జాబితా వెల్లడి
- విలువైన భూముల్లోనూ పేదల కోసం ఇళ్ల నిర్మాణం

**హైదారాబాద్**

తెలంగాణ రాష్ట్రంలోని అర్హులైన పేదలందరికీ ఎటువంటి వివక్ష లేకుండా ఇందిరమ్మ ఇళ్లను కేటాయిస్తున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. జీహెచ్ఎంసీ పరిధిలో తొలి విడతలో భాగంగా 7,350 ఇళ్లను లాటరీ పద్ధతి ద్వారా అత్యంత పారదర్శకంగా లబ్ధిదారులకు అందజేస్తున్నామని ఆయన తెలిపారు. శుక్రవారం నాంపల్లి నియోజకవర్గంలో నిర్వహించిన లక్కీ డ్రా కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కులం, మతం, రాజకీయాలకు అతీతంగా కేవలం అర్హతనే ప్రామాణికంగా తీసుకుని ఇళ్ల పంపిణీ చేపడుతున్నామని వెల్లడించారు. ఇప్పటికే కుత్బుల్లాపూర్, కంటోన్మెంట్, రాజేంద్రనగర్, నాంపల్లి నియోజకవర్గాల్లో లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తయిందని వివరించారు. పేదల ఆత్మగౌరవాన్ని పెంపొందించేలా వందల - మిగతా 3లో

# జగద్గిరిగుట్టలో ట్రాఫిక్ పోలీసుగా మారి

- ట్రాఫిక్‌ను క్లియర్ చేసిన కండక్టర్
- రాఖీ పౌర్ణమి రద్దీలో ట్రాఫిక్ పోలీసుగా మారిన కండక్టర్
- మేడ్చల్ జిల్లా జగద్గిరిగుట్ట జంక్షన్‌లో ఘటన
- భారీగా నిలిచిపోయిన వాహనాలతో ఇబ్బందులు
- బస్సు దిగి స్వయంగా ట్రాఫిక్‌ను నియంత్రించిన ఉద్యోగి

TRAFFIC POLICE HYDERABAD FOR YOU

## ప్రజల నుంచి వాట్సాప్ ద్వారా

# దరఖాస్తులు వచ్చినా పరిష్కరించాలి



**హైదారాబాద్**

ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ నెలల తరబడి తిరిగే పరిస్థితి ఉండకూడదని... వాట్సాప్ లేదా ఈమెయిల్ ద్వారా దరఖాస్తు పంపినా అధికారులు తక్షణమే స్పందించాలని తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. పానగల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించిన ప్రజా సమస్యల సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. గత రెండున్నర ఏళ్లుగా ప్రజలు ఇచ్చిన ఫిర్యాదులు, వాటి పరిష్కారంపై అధికారులతో సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ప్రజలు తమ రోజువారీ పనుల్లో బిజీగా ఉంటారని, అందుకే పేరు, చిరునామా, ఫోన్ నంబర్‌తో కూడిన రాతపూర్వక ఫిర్యాదును వాట్సాప్ లేదా ఈమెయిల్ ద్వారా సంబంధిత అధికారులకు పంపవచ్చని వెల్లడించారు. అధికారులు ఆ దరఖాస్తులను ప్రింట్ తీసుకుని వెంటనే పరిశీలించాలని ఆదేశించారు. ప్రజలు ఇచ్చే దరఖాస్తులకు గరిష్ఠంగా వారం రోజుల్లో పరిష్కారం చూపాలని, ముఖ్యంగా విద్యార్థులకు అవసరమైన ధ్రువీకరణ పత్రాలను రెండు మూడ్రోజుల్లోనే జారీ చేయాలని - మిగతా 3లో

## నేపాల్ వరద బీభత్సం..

నేపాల్‌ను ఇటీవల ముంచెత్తిన ఆకస్మిక వరదలు తీవ్ర బీభత్సం సృష్టించాయి. ఈ జల ప్రళయంలో భారీ ట్రక్కులు, వందలాది ఇళ్లు పేకమేడల్లా కొట్టుకుపోయాయి. అయితే, ఇంతటి విధ్వంసం మధ్య ఒకే భవనం మాత్రం వరద ప్రవాహాన్ని తట్టుకుని చెక్కుచెదరకుండా నిలబడటం అందరినీ విస్మయానికి గురిచేస్తోంది. ఈ ఘటనకు సంబంధించిన దృశ్యాలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. వరద ఉద్ధృతికి చుట్టుపక్కల ఇళ్లన్నీ నీటిలో కొట్టుకుపోతుండగా, ఈ భవనం మాత్రం స్థిరంగా నిలిచి ఉంది. ఆ సమయంలో భవనం లోపల ఉన్న ఒక కుటుంబం, బయట జరుగుతున్న విధ్వంసాన్ని చూస్తూ ప్రాణభయంతో వణికిపోయింది. తమ ఇల్లు కూడా ఎక్కడ కూలిపోతుందోనని వారు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. వరద నీరు తగ్గిన తర్వాత వారు సురక్షితంగా బయటకు వచ్చారు. చుట్టూ ఉన్న ఆనవాళ్లన్నీ తుడిచిపెట్టుకుపోయినా, తాము నివసిస్తున్న భవనం మాత్రం ఎలాంటి నష్టం వాటిల్లకుండా నిలబడటం చూసి వారు ఊపిరి పీల్చుకున్నారు. ప్రకృతి ప్రకోపానికి ఎదురొడ్డి నిలిచిన ఈ కట్టడం ప్రస్తుతం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. ఈ దృశ్యాలను చూసిన నెటిజన్లు సోషల్ మీడియా వేదికగా ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.

## జగద్గిరిగుట్టలో ట్రాఫిక్ పోలీసుగా మారి..

విధి నిర్వహణలో నిబద్ధతతో పాటు సామాజిక బాధ్యతను ప్రదర్శిస్తే ప్రజల నుంచి విశేషమైన ప్రశంసలు లభిస్తాయి. సరిగ్గా ఇదే రీతిలో ఒక ఆర్టీసీ కండక్టర్ చేసిన కృషి ఇప్పుడు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. రాఖీ పౌర్ణమి వేళ ఏర్పడిన భారీ ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించేందుకు ఆయన స్వయంగా రంగంలోకి దిగి ట్రాఫిక్ పోలీసుగా బాధ్యతలు నిర్వహించారు. మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ పరిధిలోని జగద్గిరిగుట్ట ఔట్‌పోస్ట్ జంక్షన్‌లో శుక్రవారం రాఖీ పండుగ దృష్ట్యా వాహనాల రద్దీ విపరీతంగా పెరిగింది. పండుగ పూట తమ స్వస్థలాలకు వెళ్లే ప్రయాణికులతో ఆ ప్రాంతంలో కిలోమీటర్ల మేర ట్రాఫిక్ నిలిచిపోయింది. దీంతో వాహనదారులు, సామాన్య ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సరిగ్గా అదే సమయంలో అటుగా వెళుతున్న ఆర్టీసీ బస్సులోని కండక్టర్ ఈ పరిస్థితిని గమనించారు. పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకున్న ఆయన వెంటనే బస్సు దిగి రోడ్డుపైకి వచ్చి, స్వయంగా ట్రాఫిక్‌ను నియంత్రించడం ప్రారంభించారు. ఆయన చూపిన చొరవతో కొద్దిసేపటికే ట్రాఫిక్ సమస్య సద్దుమణిగి, వాహనాల రాకపోకలు సజావుగా సాగాయి. ఓ పౌరుడు ఈ దృశ్యాలను తన కెమెరాలో బంధించి సోషల్ మీడియాలో పోస్ట్ చేయగా, ఆ వీడియో క్షణాల్లో వైరల్ అయింది. సదరు కండక్టర్ బాధ్యతాయుత ప్రవర్తనపై నెటిజన్లు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు.

## జీఎస్టీ 2.0: తెలంగాణ కుటుంబాలకు ఊరట..
## తగ్గనున్న పన్ను భారం!

-మొదటిపేజీ తరువాయి

ప్రస్తుతం 2.2 శాతం నుంచి 7.4 శాతం వరకు ఉన్న పన్ను, కొత్త విధానంలో 0.9 శాతం నుంచి 3.4 శాతానికి పడిపోవచ్చని వివరించింది. అదేవిధంగా, ప్రాసెస్ చేసిన ఆహార పదార్థాలపై పన్ను సుమారు 13 శాతం నుంచి 4-5 శాతానికి దిగివస్తుందని నివేదిక అంచనా వేసింది. ఇప్పటికే ఆహార ధరలు సుమారు 17 శాతం మేర పెరిగిన నేపథ్యంలో, ఈ పన్ను తగ్గింపు సామాన్యులకు ఊరటనిచ్చే కీలక పరిణామంగా భావిస్తున్నారు. ఈ కొత్త విధానం గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని అన్ని వర్గాల ప్రజలకు ప్రయోజనకరంగా ఉంటుందని అధ్యయనం వివరించింది. గ్రామీణ ప్రాంతాల్లోని అత్యల్ప ఆదాయ వర్గాలపై పన్ను భారం 10.4 శాతం నుంచి 7.2 శాతానికి, పట్టణ ప్రాంతాల్లో 9.5 శాతం నుంచి 6.3 శాతానికి తగ్గుతుందని పేర్కొంది. మహిళలు నేతృత్వం వహించే కుటుంబాలపై కూడా పన్ను భారం తగ్గే అవకాశం ఉందని నివేదిక వెల్లడించింది.

## ప్రజల నుంచి వాట్సాప్ ద్వారా దరఖాస్తులు వచ్చినా పరిష్కరించాలి

-మొదటిపేజీ తరువాయి

స్పష్టమైన గడువు విధించారు. అధికారులు తమ పాత పనితీరును మార్చుకోవాలని, ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండాలని జూపల్లి సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు.

## నేపాల్ వరద బీభత్సం..

నేపాల్‌ను ఇటీవల ముంచెత్తిన ఆకస్మిక వరదలు తీవ్ర బీభత్సం సృష్టించాయి. ఈ జల ప్రళయంలో భారీ ట్రక్కులు, వందలాది ఇళ్లు పేకమేడల్లా కొట్టుకుపోయాయి. అయితే, ఇంతటి విధ్వంసం మధ్య ఒకే భవనం మాత్రం వరద ప్రవాహాన్ని తట్టుకుని చెక్కుచెదరకుండా నిలబడటం అందరినీ విస్మయానికి గురిచేస్తోంది. ఈ ఘటనకు సంబంధించిన దృశ్యాలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. వరద ఉద్ధృతికి చుట్టుపక్కల ఇళ్లన్నీ నీటిలో కొట్టుకుపోతుండగా, ఈ భవనం మాత్రం స్థిరంగా నిలిచి ఉంది. ఆ సమయంలో భవనం లోపల ఉన్న ఒక కుటుంబం, బయట జరుగుతున్న విధ్వంసాన్ని చూస్తూ ప్రాణభయంతో వణికిపోయింది. తమ ఇల్లు కూడా ఎక్కడ కూలిపోతుందోనని వారు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. వరద నీరు తగ్గిన తర్వాత వారు సురక్షితంగా బయటకు వచ్చారు. చుట్టూ ఉన్న ఆనవాళ్లన్నీ తుడిచిపెట్టుకుపోయినా, తాము నివసిస్తున్న భవనం మాత్రం ఎలాంటి నష్టం వాటిల్లకుండా నిలబడటం చూసి వారు ఊపిరి పీల్చుకున్నారు. ప్రకృతి ప్రకోపానికి ఎదురొడ్డి నిలిచిన ఈ కట్టడం ప్రస్తుతం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. ఈ దృశ్యాలను చూసిన నెటిజన్లు సోషల్ మీడియా వేదికగా ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.

## జగద్గిరిగుట్టలో ట్రాఫిక్ పోలీసుగా మారి..

విధి నిర్వహణలో నిబద్ధతతో పాటు సామాజిక బాధ్యతను ప్రదర్శిస్తే ప్రజల నుంచి విశేషమైన ప్రశంసలు లభిస్తాయి. సరిగ్గా ఇదే రీతిలో ఒక ఆర్టీసీ కండక్టర్ చేసిన కృషి ఇప్పుడు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. రాఖీ పౌర్ణమి వేళ ఏర్పడిన భారీ ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించేందుకు ఆయన స్వయంగా రంగంలోకి దిగి ట్రాఫిక్ పోలీసుగా బాధ్యతలు నిర్వహించారు. మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ పరిధిలోని జగద్గిరిగుట్ట ఔట్‌పోస్ట్ జంక్షన్‌లో శుక్రవారం రాఖీ పండుగ దృష్ట్యా వాహనాల రద్దీ విపరీతంగా పెరిగింది. పండుగ పూట తమ స్వస్థలాలకు వెళ్లే ప్రయాణికులతో ఆ ప్రాంతంలో కిలోమీటర్ల మేర ట్రాఫిక్ నిలిచిపోయింది. దీంతో వాహనదారులు, సామాన్య ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సరిగ్గా అదే సమయంలో అటుగా వెళుతున్న ఆర్టీసీ బస్సులోని కండక్టర్ ఈ పరిస్థితిని గమనించారు.

పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకున్న ఆయన వెంటనే బస్సు దిగి రోడ్డుపైకి వచ్చి, స్వయంగా ట్రాఫిక్‌ను నియంత్రించడం ప్రారంభించారు. ఆయన చూపిన చొరవతో కొద్దిసేపటికే ట్రాఫిక్ సమస్య సద్దుమణిగి, వాహనాల రాకపోకలు సజావుగా సాగాయి. ఓ పౌరుడు ఈ దృశ్యాలను తన కెమెరాలో బంధించి సోషల్ మీడియాలో పోస్ట్ చేయగా, ఆ వీడియో క్షణాల్లో వైరల్ అయింది. సదరు కండక్టర్ బాధ్యతాయుత ప్రవర్తనపై నెటిజన్లు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు.

## జీఎస్టీ 2.0: తెలంగాణ కుటుంబాలకు ఊరట..
## తగ్గనున్న పన్ను భారం!

-మొదటిపేజీ తరువాయి

ప్రస్తుతం 2.2 శాతం నుంచి 7.4 శాతం వరకు ఉన్న పన్ను, కొత్త విధానంలో 0.9 శాతం నుంచి 3.4 శాతానికి పడిపోవచ్చని వివరించింది. అదేవిధంగా, ప్రాసెస్ చేసిన ఆహార పదార్థాలపై పన్ను సుమారు 13 శాతం నుంచి 4-5 శాతానికి దిగివస్తుందని నివేదిక అంచనా వేసింది. ఇప్పటికే ఆహార ధరలు సుమారు 17 శాతం మేర పెరిగిన నేపథ్యంలో, ఈ పన్ను తగ్గింపు సామాన్యులకు ఊరటనిచ్చే కీలక పరిణామంగా భావిస్తున్నారు. ఈ కొత్త విధానం గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని అన్ని వర్గాల ప్రజలకు ప్రయోజనకరంగా ఉంటుందని అధ్యయనం వివరించింది. గ్రామీణ ప్రాంతాల్లోని అత్యల్ప ఆదాయ వర్గాలపై పన్ను భారం 10.4 శాతం నుంచి 7.2 శాతానికి, పట్టణ ప్రాంతాల్లో 9.5 శాతం నుంచి 6.3 శాతానికి తగ్గుతుందని పేర్కొంది. మహిళలు నేతృత్వం వహించే కుటుంబాలపై కూడా పన్ను భారం తగ్గే అవకాశం ఉందని నివేదిక

## సెప్టెంబర్ 6 ఉచిత నేత్ర చికిత్స వైద్య శిబిరం




**అంకుశం న్యూస్ ధర్మవరం ఆగస్టు 28** ప్రతినెల ఒకటో ఆదివారం మన యువర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరుపబడుచున్న ఉచిత కంటి చికిత్స శిబిరము సెప్టెంబర్ నెలలో6 తారీకు నిర్వహించబడును. ఈ శిబిరం గురించి కరపత్రం విడుదల కార్యక్రమం సందర్భంగా,డా. బి వి సుబ్బారావు మరియూ ఆర్ కె రాదకృష్ణ, దాతలు పిన్ను రామకృష్ణ, ప్రెసిడెంట్ షీలా నాగేంద్ర సెక్రటరీ జయరాం, ట్రెజరర్ వెంకట నాగార్జున, కేతా లోకేష్ బాబూ గర్రె రమేష్ బాబూ కోటేశ్వరరావు వాసు కృష్ణ మూర్తి తదితరులు పాల్గొన్నారు

## ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి సోదరులకు రక్షా బంధన్ రాఖీలు కట్టిన మహిళలు



**అంకుశం న్యూస్ ధర్మవరం ఆగస్టు 28** శుక్రవారం రాఖీ పండుగ సందర్భంగా ధర్మవరం వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట రామిరెడ్డి సోదరుడు కేతిరెడ్డి వెంకట కృష్ణా రెడ్డి లకు మహిళలు రాఖీలు కట్టారు. ఈ సందర్భంగా ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట రామిరెడ్డి మాట్లాడుతూ సోదర భావం తో జరుపుకునే పండుగ రక్షా బంధన్ అన్నారు. ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు

## బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో రక్షా బంధన్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే నల్లమిల్లి



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ ఆగస్టు 28:** స్థానిక ప్రజాపిత బ్రహ్మకుమారీస్ సేవా కేంద్రం నిర్వాహకుల ఆధ్వర్యంలో శుక్రవారం రక్షా బంధన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. బ్రహ్మ బాబా అందించిన ప్రేమ, శాంతి సందేశాలను సమాజంలో ప్రతి ఒక్కరూ ఆచరించాలని, సాటి మనుషుల పట్ల ప్రేమానురాగాలను చూపుతూ , ఆధ్యాత్మిక వైపు అడుగులు వేస్తూ శాంతి సమాజ స్థాపనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలనీ కేంద్రం నిర్వాహకురాలు బికె .సుశీల తెలిపారు. రక్షా బంధన్ కార్యక్రమం సందర్భంగా పవిత్రమైన అన్నాచెల్లెళ్ల అనుబంధాన్ని ప్రతిబింబించే రక్షాబంధన్ పండుగ విశిష్టతను సుశీల తెలియజేశారు. అంతకు ముందుగా అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, గైట్ యూనివర్శిటీ విద్యాసంస్థల చైర్మన్ కెవివి సత్యనారాయణ రాజు ( చైతన్య రాజు ) ను కలిసి రాఖి అందించారు.

## పదవ తరగతి మార్కు లిస్టు పోయినది జి హేమంత్ రెడ్డి

**బుక్కరాయ సముద్రం అంకుశం న్యూస్ ఆగస్టు 28** మండల పరిధిలోని ఓబులాపురం గ్రామానికి చెందిన జి హేమంత్ రెడ్డి పదవ తరగతి మార్కుల లిస్టు పోయినది. బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో కుల ఆదాయ ధ్రువీకరణ పత్రాల కోసం పదవ తరగతి మార్కు లిస్టు తీసుకొచ్చాడు. పదవ తరగతి మార్క్ లిస్టు మండల కేంద్రంలో పోగొట్టుకున్నాడు. ఎవరికైనా దొరికిన వెంటనే పోలీసులకు అందజేయాలని బాధితుడు తెలిపారు.

## అనంతలో 30న సీఎం చంద్రబాబు పర్యటన

-మొదటిపేజీ తరువాయి

విధులను వ్యక్తిగతంగా పరిశీలన చేయాలని, అన్ని ఏర్పాట్లు పటిష్టంగా ఉండాలన్నారు. ఎలాంటి ఇబ్బంది, లోటుపాట్లు లేకుండా ద్వారా సీఎం పర్యటనను విజయవంతం చేసేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. హెలిప్యాడ్, ఎంవైఆర్ కళ్యాణ మండపం, తదితర ప్రాంతాలో ఏఎస్ఎల్(అడ్వాన్సుడ్ సెక్యూరిటీ లైయిజన్) నిర్వహించి అధికారులు చేపట్టవలసిన ముందస్తు ఏర్పాట్లు, భద్రతా చర్యలపై దిశా నిర్దేశం చేశారు.

– ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పి.జగదీష్ మాట్లాడుతూ సీఎం పర్యటించనున్న ప్రదేశాలలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు ఉండాలన్నారు.

– ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ సుయాశ్ కుమార్, ఐ.అండ్.పీఆర్ డిఐపిఆర్ఓ ఏ.బాలకొండయ్య, ఆర్.అండ్.బి ఎస్ఈ మురళీకృష్ణ, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ శేషాద్రిశేఖర్, డిపిఓ నాగరాజ నాయుడు, డిఎస్పిలు, ఆయా శాఖల జిల్లా అధికారులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల నుంచి వాట్సాప్ ద్వారా దరఖాస్తులు వచ్చినా పరిష్కరించాలి

-మొదటిపేజీ తరువాయి

స్పష్టమైన గడువు విధించారు. అధికారులు తమ పాత పనితీరును మార్చుకోవాలని, ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండాలని జూపల్లి సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు.

## జనసేన పార్టీ ఆత్మీయ సమావేశ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కార్యదర్శి సురేష్




**అంకుశం న్యూస్,పెనుకొండ,ఆగస్టు:28:** జనసేన పార్టీ పిలుపుమేరకు విజయవాడ మంగళగిరి పార్టీ ఆఫీస్ నందు ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న ఉమ్మడి అనంతపురం జిల్లా జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి సురేష్.ఈ కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచులు,ఎంపీటీసీలు,జడ్పిటిసిలు కౌన్సిలర్లు రాబోయే ఎన్నికలకు సన్నద్ధం కావాలని పిలుపునివ్వడం జరిగింది.

## చంద్రబాబు నాయుడు పర్యటన ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టండి

జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్..

సీఎం పర్యటించనున్న ప్రదేశాలలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టండి..

జిల్లా ఎస్పీ పి.జగదీష్..





**అంకుశం న్యూస్అనంతపురం, ఆగస్టు 28 :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటించే ప్రాంతాలలో అడ్వాన్స్ సెక్యూరిటీ లైజన్ (ఏఎస్ఎల్) నిర్వహించి ఏర్పాట్లను పరిశీలించారు. ఈనెల 30వ తేదీన గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అనంతపురం జిల్లా పర్యటనకు రానున్న నేపథ్యంలో శుక్రవారం సాయంత్రం అనంతపురం నగరంలోని శిల్పారామం, బళ్లారి రోడ్డులోని ఎంవైఆర్ కళ్యాణ మండపం వద్ద జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, జిల్లా ఎస్పీ పి.జగదీష్ వారు ఆర్టీసీ రీజనల్ చైర్మన్ పూల నాగరాజు, ఎస్టీ కమిషన్ సభ్యులు వెంకటప్ప, ఎడిసిసి బ్యాంకు చైర్మన్ కేశవరెడ్డి, తదితరులతో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా అడ్వాన్స్ సెక్యూరిటీ లైజన్ (ఏఎస్ఎల్) నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం కాన్వాయ్ కి సంబంధించిన రూట్ ను పరిశీలించారు. హెలిప్యాడ్, ఎంవైఆర్ కళ్యాణ మండపం ప్రాంతాన్ని, పార్కింగ్ స్థలాలు వద్ద బందోబస్తు మరియు భద్రత ఏర్పాట్లను సమీక్షించి అధికారులకు జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీలు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని ఆదేశించారు. ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లు ఉండరాదన్నారు. అవసరమైన చోట బ్యారికేడ్ లను ఏర్పాటు చేయించాలన్నారు. హెలిప్యాడ్ లో విఐపీలు కూర్చునేందుకు వీలుగా ఏర్పాట్లు చేపట్టాలని, సంబంధిత శాఖల అధికారులు వారికి కేటాయించిన విధులను వ్యక్తిగతంగా పరిశీలన చేయాలని, అన్ని ఏర్పాట్లు పటిష్టంగా ఉండాలన్నారు. ఎలాంటి ఇబ్బంది, లోటుపాట్లు లేకుండా ద్వారా సీఎం పర్యటనను విజయవంతం చేసేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. హెలిప్యాడ్, ఎంవైఆర్ కళ్యాణ మండపం, తదితర ప్రాంతాలో ఏఎస్ఎల్(అడ్వాన్సుడ్ సెక్యూరిటీ లైయిజన్) నిర్వహించి అధికారులు చేపట్టవలసిన ముందస్తు ఏర్పాట్లు, భద్రతా చర్యలపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పి.జగదీష్ మాట్లాడుతూ సీఎం పర్యటించనున్న ప్రదేశాలలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ సుయాశ్ కుమార్, ఐ.అండ్.పీఆర్ డిఐపిఆర్ఓ ఏ.బాలకొండయ్య, ఆర్.అండ్.బి ఎస్ఈ మురళీకృష్ణ, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ శేషాద్రిశేఖర్, డిపిఓ నాగరాజ నాయుడు, డిఎస్పిలు, ఆయా శాఖల జిల్లా అధికారులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్ పి ని కలిసిన వయో వృద్ధుల సేవా సమితి



**అంకుశం న్యూస్ ధర్మవరం ఆగస్టు 28** గొడుగు వయోవృద్ధుల సేవా సమితి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమానికి సత్యసాయి జిల్లా ఎస్పీ గారిని కలవడం జరిగినది 28 / 8 2026 తేది ఎస్పీ గారిని కలవడం జరిగింది ట్రస్ట్ సభ్యులందరూ ధర్మవరం పట్టణంలో 37వ వార్డులో మారుతి నగర్ లొ వృద్ధులకు వికలాంగులకు ఫిజియోథెరపీ కార్యక్రమం వరుసగా ఐదు రోజుల పాటు జరుగును శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ గారిని 29తారీకు నుంచి కంటిన్యూ పది రోజులు కార్యక్రమం జరుగును గొడుగు వయోవృద్ధుల సేవా సమితి తరపున అధ్యక్షుడు గొడుగు నాగరాజు గారు కార్యదర్శి అన్నవాటి వెంగముని గారు సత్యా నిర్ధారణ గారు మల్లికార్జున గారు హారిక గారు దేవేంద్ర గారు కలిసి వెళ్లి ఈ కార్యక్రమానికి ఎస్పీ గారిని ఆహ్వానించడం జరిగింది

## జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్‌కు రాఖీలు కట్టిన బ్రహ్మకుమారీలు



**అంకుశం న్యూ న్యూస్అనంతపురం, ఆగస్టు 28 :** అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో శుక్రవారం జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ను ఓం శాంతి ట్రస్ట్ బ్రహ్మకుమారీలు, మహిళలు మరియు దివ్యాంగులు ఆత్మీయంగా కలిశారు. రాఖీ పౌర్ణమిని పురస్కరించుకుని మహిళలు జిల్లా కలెక్టర్ కి రాఖీలు కట్టి, మిఠాయి తినిపించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాఖీ పౌర్ణమి సందర్భంగా జిల్లాలోని ప్రతి అక్కాచెల్లెమ్మకు, అన్నదమ్ములకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, అందరి జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు.

# రైతుల కన్నీళ్లు కూటమి ప్రభుత్వానికి కనిపించవా..?





**హెచ్ఎల్సీ,జీబీసీ,హంద్రీనీవా కాలువలకు నీరు విడుదల చేయాలని డిమాండ్**

**రైతులతో కలిసి 42వ జాతీయ రహదారిని దిగ్బంధించిన మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి**

**పురుగుల మందు డబ్బాలతో నిరసన.. హైవేపైనే భోజనాలు..**

**వందలాది మందితో భారీ బందోబస్తు, ఎక్కడికక్కడ చెక్‌పోస్టులు..**

**ఆంక్షలను లెక్కచేయకుండా ఆందోళన స్థలానికి చేరుకున్న రైతులు.. హైవేపై బైఠాయించి నిరసన..**

**సొంత నియోజకవర్గ రైతుల కష్టాలు పయ్యావుల కేశవ్ కు కనిపించవా..!**

**'మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి మండిపాటు..**

**అంకుశం న్యూస్ ఉరవకొండ ఆగస్టు 28 :** రైతుల కన్నీళ్లు చంద్రబాబు ప్రభుత్వానికి కనిపించడం లేదా..? కళ్ల ముందే పంటలు ఎండిపోతున్నా.. సాగునీటి కోసం రైతులు రోడ్డెక్కుతున్నా.. కూటమి ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదని వైఎస్సార్‌సీపీ మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వరరెడ్డి, రైతులు ప్రశ్నించారు.వర్షాలు లేక ఎండిపోతున్నాయని, మరో వారం రోజుల్లోగా సాగునీరు అందకపోతే ఉరవకొండ నియోజకవర్గ రైతులకు కోట్లాది రూపాయల నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.సాగునీటి కోసం వైస్సార్సీపీ ఆధ్వర్యంలో అన్నదాతలు కన్నెర్ర చేశారు. కళ్ల ముందే పంటలు ఎండిపోతున్నా.. తమ గోడు పట్టించుకునే నాథుడే కరువయ్యాడంటూ రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు.వర్షాలు ముఖం చాటేయడంతో పంటలు ఎండిపోతున్నాయని, పంటలను కాపాడుకునేందుకు వెంటనే సాగునీరు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఉరవకొండ నియోజకవర్గంలోని తుంగభద్ర ఎగువ కాలువ (హెచ్ఎల్సీ) ఆయకట్టు, గుంతకల్లు బ్రాంచ్ కెనాల్ (జీబీసీ), హంద్రీనీవా కాలువలకు సాగునీరు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ వైఎస్సార్‌సీపీ ఉరవకొండ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో ఉరవకొండ సమీపంలోని హంద్రీనీవా బ్రిడ్జి వద్ద పెద్దఎత్తున రైతులు అనంతపురం – బళ్లారి 42వ జాతీయ రహదారిపై బైఠాయించి రాస్తారోకో చేపట్టారు.దీంతో హైవేపై వాహనాల రాకపోకలు స్తంభించాయి. రైతులు రోడ్డుపైనే భోజనాలు చేస్తూ తమ నిరసనను కొనసాగించారు. కొందరు రైతులు పురుగుల మందు డబ్బాలు చేతబట్టి తమ దుస్థితిని చాటిచెప్పారు.పంటలు కాపాడుకునేందుకు చివరి పోరాటం వర్షాలు లేక ఇప్పటికే పలు గ్రామాల్లో సాగు చేసిన పంటలు ఎండిపోతున్నాయని రైతులు వాపోయారు. మరో వారం రోజుల్లోగా సాగునీరు అందకపోతే వేలాది ఎకరాల్లో పంటలు దెబ్బతిని రైతులకు కోట్లాది రూపాయల నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. పెట్టుబడులు పెట్టి పంటలు సాగు చేసిన రైతులు నీటి కోసం ఎదురు చూస్తున్నారని తెలిపారు. 'పంట చేతికొచ్చే సమయంలో నీరు లేక ఎండిపోతే రైతు పరిస్థితి ఏంటి? అప్పులు చేసి సాగు



చేసిన అన్నదాతను ఎవరు ఆదుకుంటారు?' అంటూ ప్రభుత్వాన్ని నిలదీశారు.

**ప్రాజెక్టుల్లో నీళ్లున్నా.. రైతులకు ఎందుకు ఇవ్వరు?**

శ్రీశైలం, తుంగభద్ర ప్రాజెక్టుల్లో నీటి లభ్యత ఉన్నప్పటికీ ఆయకట్టు రైతులకు సాగునీరు ఎందుకు విడుదల చేయడం లేదని విశ్వేశ్వరరెడ్డి ప్రశ్నించారు. తుంగభద్ర ప్రాజెక్టు పరిధిలో కర్ణాటక రైతులు పంటలు సాగు చేసుకుంటుంటే..రాయలసీమ రైతులకు మాత్రం నీటి కోసం రోడ్డెక్కాల్సిన దుస్థితి ఎందుకొచ్చిందని నిలదీశారు.శ్రీశైలం నుంచి తెలంగాణకు నీరు తరలిపోతున్నా.. రాయలసీమలోని రైతుల పంట పొలాలకు నీరు అందడం లేదని విమర్శించారు. నీటి వనరుల విషయంలో రాయలసీమకు న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.

**'రాయలసీమ రైతులపై ఎందుకీ నిర్లక్ష్యం?'**

ముఖ్యమంత్రి చంద్రబాబు రాయలసీమ ద్రోహి అంటూ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.సీమ రైతుల కష్టాలు ప్రభుత్వానికి కనిపించడం లేదా? సాగునీరు ఇవ్వాలనే చిత్తశుద్ధి ప్రభుత్వానికి లేదా? అని ప్రశ్నించారు. మంత్రి పయ్యావుల కేశవ్ ప్రాతినిధ్యం వహిస్తున్న ఉరవకొండ నియోజకవర్గంలో రైతులు సాగునీటి కోసం హైవేపైకి వచ్చి ఆందోళన చేయాల్సిన పరిస్థితి ఏర్పడటం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమన్నారు. రైతుల సమస్యలను మంత్రి, ప్రభుత్వం వెంటనే పట్టించుకోవాలని డిమాండ్ చేశారు.

**'నీళ్లు తాగునీటికేనా.. రైతుల సంగతేంటి?'**

నీటిని కేవలం తాగునీటి అవసరాలకే వినియోగిస్తామని ప్రభుత్వం చెబితే.. పంటలు పండించి ప్రజలకు అన్నం పెట్టే రైతుల పరిస్థితి ఏమిటని విశ్వేశ్వరరెడ్డి ప్రశ్నించారు.తాగునీటితో పాటు సాగునీటి అవసరాలను కూడా ప్రభుత్వం సమతుల్యంగా పరిగణించాలని కోరారు. రైతులకు సాగునీరు అందించడంలో ప్రభుత్వం విఫలమైతే పంటల నష్టంతో పాటు గ్రామీణ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం పడుతుందని హెచ్చరించారు.

**ఆర్ఎల్ఐ పూర్తయి ఉంటే..**

రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును పూర్తి చేసి ఉంటే నేడు ఈ ప్రాంత రైతులు సాగునీటి కోసం రోడ్లపైకి వచ్చే పరిస్థితి ఉండేది కాదని విశ్వేశ్వరరెడ్డి అన్నారు.రాయలసీమలో సాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాల్సిన అవసరం ఉందన్నారు.

**'సాగునీరు ఇచ్చే వరకు పోరాటం'**

రైతుల పంటలను కాపాడేందుకు ప్రభుత్వం తక్షణమే స్పందించి హెచ్ఎల్సీ, జీబీసీ, హంద్రీ--నీవా కాలువలకు సాగునీరు విడుదల చేయాలని విశ్వేశ్వరరెడ్డి డిమాండ్ చేశారు. రైతులకు నీరు అందించే వరకు పోరాటం ఆపేది లేదని, అవసరమైతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. సెప్టెంబర్ 1 వరకు ఆయన గడువు ఇచ్చారు. అప్పటికి ప్రభుత్వం స్పందించకపోతే తామే షట్టర్లు ఎత్తుతామని తేల్చి చెప్పారు. ప్రభుత్వం వెంటనే స్పందించి కాలువలకు నీరు విడుదల చేయాలని విశ్వేశ్వరరెడ్డి, రైతులు డిమాండ్ చేశారు.

**హైవేపైనే రైతుల భోజనాలు..**

సాగునీటి కోసం చేపట్టిన ఆందోళనలో రైతులు వినూత్నంగా నిరసన తెలిపారు.42వ జాతీయ రహదారిపై బైఠాయించిన రైతులు.. సమస్య పరిష్కారమయ్యే వరకు అక్కడి నుంచి కదిలేది లేదంటూ హైవేపైనే భోజనాలు చేశారు. రోడ్డుపైనే అన్నం తింటూ తమ నిరసనను కొనసాగించారు. పంటలు ఎండిపోతున్నా ప్రభుత్వం స్పందించకపోవడంతో తమ బాధను ప్రభుత్వానికి తెలియజేసేందుకే రోడ్డుపై భోజనాలు చేస్తున్నామని రైతులు తెలిపారు. 'పంటలకు నీళ్లు ఇవ్వండి.. లేదంటే మా పరిస్థితి ఏమిటో ప్రభుత్వం చూడాలి' అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల ఆందోళనతో హైవేపై ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

**ఆందోళనకు అడుగడుగునా పోలీసుల అడ్డంకులు**

సాగునీటి కోసం రైతులు చేపట్టిన ఆందోళనకు పోలీసులు అడుగడుగునా అడ్డంకులు సృష్టించారు. వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన నేపథ్యంలో భారీగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.వందలాది మంది పోలీసులు రంగంలోకి దిగి.. ఎక్కడికక్కడ చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి రైతుల కదలికలను అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఆందోళనకు రైతులు పెద్దఎత్తున తరలివస్తారన్న సమాచారంతో పలు ప్రాంతాల్లో పోలీసులు మోహరించారు. కొన్ని చోట్ల రైతులు నిరసన స్థలానికి చేరుకోకుండా అడ్డుకునేందుకు ప్రయత్నాలు చేసినట్లు రైతులు ఆరోపించారు. వాహనాలను తనిఖీ చేస్తూ.. రైతులను నిలువరించే ప్రయత్నం చేశారు. అయితే పోలీసుల ఆంక్షలను లెక్కచేయకుండా రైతులు పెద్దఎత్తున ఆందోళన స్థలానికి చేరుకున్నారు.వివిధ గ్రామాల నుంచి వచ్చిన రైతులు హంద్రీ--నీవా బ్రిడ్జి వద్దకు చేరుకుని సాగునీటి కోసం గళమెత్తారు. అనంతరం 42వ జాతీయ రహదారిపై బైఠాయించి రాస్తారోకో చేపట్టారు.పోలీసుల ఆంక్షలు.. చెక్‌పోస్టులు.. భారీ బందోబస్తు ఉన్నప్పటికీ రైతుల ఆందోళనను మాత్రం అడ్డుకోలేకపోయారు. సాగునీరు విడుదల చేసే వరకు పోరాటం కొనసాగిస్తామని రైతులు స్పష్టం చేశారు.

## ఇంటి పైకి వచ్చినారు బెదిరిస్తున్నారు చర్యలు తీసుకోండి

పోలీసులకు ఫిర్యాదు చేసిన టిడిపి మహిళా నాయకురాలు బుక్కరాయసముద్రం అంకుశం న్యూస్ ఆగస్టు 28 మండల కేంద్రంలోని సుందర్ నగర్ కాలనీలో ఏ ఆదినారాయణ మమ్మల్ని బెదిరించి ఇంటిపై కొట్టేకు వచ్చిరని వారిపై చర్యలు తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ మహిళా నాయకురాలు మన్నేరు కొండమ్మ పరమేష్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మన్నేరు కొండమ్మ పరమేష్ మాట్లాడుతూ తమ భర్త పరమేష్ కు రెండు కాళ్లు లేవని పక్షపాతం వచ్చిందన్నారు. మాపై దౌర్జన్యం చేసి నాపై దాడి చేసేందుకు వచ్చిన ఆదినారాయణ, కుమారుల పై చర్యలు తీసుకోవాలని పోలీసులకు తెలిపింది ప్రభుత్వ భూమి ఎకరా ఆక్రమించుకొని ఎవరైనా వస్తే కొట్టి మాట్లాడతానని బెదిరి స్తున్నారన్నారు. మమ్మల్ని ప్రజలను బెదిరించే వారిపై చర్యలు తీసుకోవాలని పోలీసులకు విన్నవించుకుంది. నాకు నా భర్త పరమేశ కువారి నుంచి ప్రాణహాని ఉందని పోలీసులకు తెలిపింది. విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని పోలీసులు కోరింది.

## రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీల్లో ఎస్విఐటి విద్యార్థుల ప్రతిభ

**-మహమ్మద్ ఇర్ఫాన్, అఫ్రీన్‌కు రజత పతకాలు**



**రాప్తాడు, అంకుశం న్యూస్ ఆగస్టు 28** ఇటీవల శ్రీకాకుళంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి అంతర్ జిల్లా తైక్వాండో ఛాంపియన్‌షిప్--2026లో అనంతపురం జిల్లా రాప్తాడు మండలం హంపాపురం సమీపంలోని ఎస్విఐటి కళాశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి రజత పతకాలు సాధించారని కళాశాల కరస్పాండెంట్ వి.బీ.ఆర్. శర్మ, చైర్మన్ బీ.వీ. కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ వెన్నెపూస రవీంద్ర రెడ్డి, ఎం.డి. వెన్నెపూస రమాకాంత్ రెడ్డి శుక్రవారం తెలిపారు.

?ద్వితీయ సంవత్సరం ఈఈఈ విభాగం విద్యార్థి ఎస్.ఎం. మహమ్మద్ ఇర్ఫాన్, ప్రథమ సంవత్సరం సీఎస్ఈ విభాగం విద్యార్థిని ఎస్.ఎం. అఫ్రీన్ క్రీడల్లో విశేష నైపుణ్యాన్ని ప్రదర్శించి రజత పతకాలు కైవసం చేసుకున్నారన్నారు. పతకాలు సాధించిన విద్యార్థులను కళాశాల ...

## ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు వారిష్టానుసారంగా వ్యవహరిస్తూ విద్యా వ్యవస్థను నాశనం చేస్తున్నారని జేఏసీ నేత అమర్ యాదవ్ ...



**అంకుశం న్యూస్, అనంతపురం, ఆగస్టు : 28** జిల్లాలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో కొంతమంది ఉపాధ్యాయులు వారిష్టానుసారంగా వ్యవహరిస్తూ విద్యా వ్యవస్థను నాశనం చేస్తున్నారని ఆంధ్రప్రదేశ్ స్టూడెంట్ జేఏసీ జిల్లా అధ్యక్షులు అమర్ యాదవ్ మండిపడ్డారు. శుక్రవారం నాడు జేఏసీ కార్యాలయంలో సతీష్ చౌదరి, విజయ్, యశ్వంత్ మురళి రెడ్డి తో కలిసి విలేకరుల సమావేశంలో అమర్ యాదవ్ మాట్లాడుతూ కొంతమంది టీచర్లు విద్యార్థులు చదువు చెప్పబోక మరోపక్క టీచర్లు టీచర్లు విభేదించుకుంటూ ఒకరి పైన ఒకరు ఫిర్యాదు చేసుకుంటూ చిల్లర రాజకీయాలు చేస్తున్న వారిపైన ఎందుకు జిల్లా విద్యాశాఖ అధికారి చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. కొంతమంది టీచర్లు అయితే విద్యార్థులను కులం పేరుతో, గర్ల్స్ ను, మహిళా టీచర్లను,అక్కడే వంట పనిచేసే మహిళను లైంగిక వేధింపులకు పాల్పడుతున్నారని అలాంటి వారిని సర్వీస్ నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. టీచర్లకు ఉన్న గౌరవాన్ని కొంతమంది వ్యక్తులు చీటీల పేర్లతో, రియల్ ఎస్టేట్, ఫైనాన్స్ పేర్లతో అనేక వ్యాపారాలు చేస్తూ వారికున్న గౌరవాన్ని కించపరుచుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎలా ఇక రకాలుగా పత్రికలలో, మీడియాలో వస్తున్న కథనాల పైన జిల్లా కలెక్టర్, ప్రజాప్రతినిధులు, జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించి అలాంటి ఉపాధ్యాయుల పైన కఠిన చర్యలు చేపట్టాలని జేఏసీ జిల్లా అధ్యక్షులు అమర్ యాదవ్ డిమాండ్ చేశారు.

## ధర్మవరం టిడిపి కార్యాలయంలో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

**పరిటాల శ్రీరామ్ కు రాఖీ కట్టిన తెలుగు మహిళలు**



**అంకుశం న్యూస్,ధర్మవరం,ఆగస్టు:28:** ధర్మవరం నియోజకవర్గ అక్క, చెల్లెమ్మల ప్రేమ,ఆప్యాయతలను ఎప్పటికీ మర్చిపోలేనని తెలుగు దేసం పార్టీ నియోజకవర్గ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. ధర్మవరం టీడీపీ కార్యాలయంలో రక్షా బంధన్ వేడుకలు ఘనంగా జరిగాయి.పరిటాల శ్రీరామ్ కు తెలుగుదేశం పార్టీ మహిళా నేతలు,పట్టణానికి చెందిన పలు వర్గాల మహిళలు రాఖీలు కట్టారు.మహిళలు పెద్ద ఎత్తున తరలి రావడంతో కార్యాలయంలో సందడి వాతావరణం కనిపించింది.శ్రీరామ్ ప్రతి ఒక్కర్నీ ఆప్యాయంగా పలుకరిస్తూ తనకన్న చిన్న వయసు ఉన్న వారిని ఆశీర్వదించారు.తనకన్న పెద్ద వయసు ఉన్న వారు శ్రీరామ్ ను ఆశీర్వదించారు.ధర్మవరం నియోజకవర్గంలో ప్రతి అక్క,చెల్లెళ్లకు రక్షా బంధన్ సందర్భంగా శ్రీరామ్ శుభాకాంక్షలు తెలియజేశారు.అన్న చెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా జరుపుకునే రాఖీ పండుగ వేళ ఇంత మంది మహిళల ప్రేమను చూడటం ఆనందంగా ఉందన్నారు.ధర్మవరం పట్టణంలో మహిళలకు ఉపాధి కల్పించే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని శ్రీరామ్ తెలిపారు.

## కరెంట్ కొనొచ్చు నీళ్లు కొనలేం శైలజానాథ్..



**అంకుశం న్యూస్, అనంతపురం, ఆగస్టు :28** రాయలసీమ పట్ల ప్రభుత్వ పెద్దలు కక్షపూరితంగా వ్యవహరించొద్దని మాజీ మంత్రి శైలజానాథ్ సూచించారు. శ్రీశైలం నుంచి నీటిని తరలించే విషయంలో ప్రాంతాల మధ్య విభేదాలు పెట్టే ప్రయత్నాలు మానుకోవాలన్నారు. గోదావరి నీటిని పట్టిసీమ ద్వారా తరలించుకోండని, అదే సమయంలో రాయలసీమకు హక్కుగా ఉన్న నీటి ఇవ్వాలని డిమాండ్ చేశారు. వ్యవసాయశాఖలో మంత్రులు సంతోషంగా ఉన్నారేమో గానీ రైతులు సంతోషంగా లేరని చురకలంటించారు. సాగు కోసం నీళ్లు ఇచ్చేది లేదని ప్రభుత్వమే చెబుతోందని, ఇలాంటి ప్రకటనలతో రైతులు ఆందోళనలు చేసే పరిస్థితి వస్తోందన్నారు. కరెంట్ కొనొచ్చు.. నీళ్లను కొనలేం... ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని నీటిని విద్యుత్ ఉత్పత్తి కోసం తరలించొద్దని సూచించారు. తక్షణం శ్రీశైలం నుంచి రాయలసీమ ప్రాంతానికి నీరు విడుదల చేసి రైతాంగాన్ని ఆదుకోవాలన్నారు. సమావేశంలో గ్రేటర్ రాయలసీమ ప్రాజెక్టుల సాధన టాస్క్ ఫోర్స్ కమిటీ అనంతపురం జిల్లా కో-ఆర్డినేటర్, వైయస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి నార్పల సత్యనారాయణ రెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వెన్నం శివారెడ్డి, రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి తరిమెల గోకుల్ రెడ్డి, మైనార్టీ విభాగం రాష్ట్ర కార్యదర్శి జానీ, సాంస్కృతిక విభాగం నగర అధ్యక్షులు కసిరెడ్డి కేశవ్ రెడ్డి, రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి బోనాల హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అనంతపురం అర్బన్ టిడిపి కార్యాలయం నందు 56వ ప్రజాసమస్యల పరిష్కార వేదిక

**ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్**



**అంకుశం న్యూస్,అనంతపురం,ఆగష్టు:28** ప్రజల నుంచి వచ్చిన అర్జీలను ప్రాధాన్యతల వారీగా పరిష్కారమయ్యేల చర్యలు తీసుకుంటామని అనంతపురం శాసనసభ్యులు దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు.అనంతపురం అర్బన్ టిడిపి కార్యాలయం నందు 50వ ప్రజా సమస్యల పరిష్కార వేదికను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రజలనుంచి అర్జీలను ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ స్వీకరించారు. ప్రజల నుంచి వచ్చిన అర్జీలను సంబంధిత శాఖల అధికారులకు పంపి పరిష్కరించాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆదేశించారు.

## పరిటాల వారి ఇంట రక్షాబంధన్ సందడి...





**అంకుశం న్యూస్, అనంతపురం, ఆగస్టు :28** రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఇంట.. రక్షా బంధన్ సందడి కనిపించింది. అనంతపురంలోని తన నివాసంలో కుటుంబసభ్యులతో కలిసి రాఖీ పౌర్ణమి ఘనంగా జరుపుకున్నారు. తన సోదరులు ధర్మవరపు బాలాజీ, మురళీతో పాటు ఇతర సోదరులకు ఎమ్మెల్యే సునీత రాఖీలు కట్టారు. మిఠాయిలు తినిపించి తన ప్రేమను చాటుకున్నారు. సోదరులు ఎమ్మెల్యే సునీత పాదాలకు నమస్కారం చేసి ఆశీర్వాదం తీసుకున్నారు. అలాగే కార్యాలయ సిబ్బంది, నియోజకవర్గ ముఖ్య నాయకులు, అధికారులు, గన్ మెన్లకు రాఖీ కట్టారు. బ్రహ్మకుమారీలు పరిటాల సునీత నివాసంలో అందరికీ రాఖీలు కట్టారు. మిఠాయిలు పంచి రక్షాబంధన్ శు భాకాంక్షలు తెలియజేశారు. ధర్మవరం టీడీపీ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్, పరిటాల సిద్ధార్థ కు వారి సోదరి పరిటాల స్నేహలత రాఖీ కట్టారు. పరిటాల శ్రీరామ్ కుమారుడు జూనియర్ పరిటాల రవీంద్రకు తన సోదరి అమైరా రవీంద్ర రాఖీ కట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత రాప్తాడు నియోజకవర్గ ప్రజలకు రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఒక ఎమ్మెల్యేగా, గతంలో మంత్రిగా రాజకీయాల్లో రాణిస్తున్నానంటే వెనుక ఎంతో మంది అన్నదమ్ముల సహకారం ఉందన్నారు. నాకోసం పనిచేస్తున్న వారిని, నా వెంట నడుస్తున్న వారిని ఎప్పటికీ మరువలేనని అన్నారు.

# అభివృద్ధి పనులను వేగవంతంగా చేపట్టాలి

**అంకుశం న్యూస్‌అనంతపురం, ఆగస్టు 28 :** అనంతపురం జిల్లాలోఆయా ఇంజనీరింగ్ శాఖల పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనులను వేగవంతంగా చేపట్టి సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో ఆర్.అండ్.బి, పంచాయతీ రాజ్, ఆర్.డబ్ల్యు.ఎస్, ఇతర ఇంజనీరింగ్ శాఖ అధికారులతో ఇంజనీరింగ్ సెక్టార్ పై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఇందులో భాగంగా ఆయా శాఖల పరిధిలో జరుగుతున్న వివిధ రకాల అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆయా శాఖల పరిధిలో చేపడుతున్న అన్ని రకాల ఇంజనీరింగ్ పనులు ఏ దశలో ఉన్నాయి, ఎంత పని పూర్తి అయ్యింది ఆరా తీసి, ఆయా పనులను వేగవంతంగా చేపట్టి సకాలంలో, గడువులోగా పూర్తి చేయలని ఆదేశించారు. ఆర్.అండ్.బి పరిధిలో చేపట్టిన బ్రిడ్జి పనుల్లో పురోగతి తక్కువగా ఉందని, టెండర్ దశలో మరియు నిర్మాణంలో ఉన్న పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. ప్రధాన మంత్రి గ్రామ్ సడక్ యోజన -3 కింద చేపట్టిన బ్రిడ్జి పనులను నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలన్నారు. పంచాయతీరాజ్ శాఖ పరిధిలో సాస్కి కింద 29 పనులు మంజూరు కాగా, వచ్చే




సమావేశం నాటికి అన్ని పనులను గ్రౌండ్ చేయాలన్నారు. పిఎంజిఎస్వై కింద 11 రోడ్లు, రెండు బ్రిడ్జిలు మంజూరు కాగా, ఇందుకు సంబంధించి అగ్రిమెంట్ పూర్తి చేసి వచ్చే నెలలోపు పనులు మొదలు పెట్టాలన్నారు. విలేజ్ హెల్త్ క్లినిక్ ల నిర్మాణానికి సంబంధించి బిలో బేస్మెంట్, బేస్మెంట్ స్థాయిలో ఉన్న భవనాలను వేగవంతంగా నిర్మాణం చేపట్టాలని, పూర్తయిన భవన నిర్మాణాలను ఆయా శాఖలకు అప్పగించాలన్నారు. ఎంపీ నిధుల కింద మంజూరైన అన్ని పనులు గ్రౌండ్ చేయించి పూర్తి చేయించాలన్నారు. ఆర్డబ్ల్యుఎస్ పరిధిలో అన్ని హాస్టల్స్ లలో మరుగుదొడ్ల ఏర్పాటుకు సంబంధించి ఎలాంటి సమస్యలు ఉండరాదని, ఒకసారి సర్వే చేయించి అవసరమైన చోట మరుగుదొడ్ల మరమ్మతులకు ప్రతిపాదనలు పంపించాలన్నారు. పాఠశాలల్లో, అంగన్వాడీ కేంద్రాల్లో, దేవాలయాల వద్ద ప్రాధాన్యతగా మరుగుదొడ్ల పనులు పూర్తి చేయడంపై దృష్టి పెట్టాలన్నారు. ఆత్మకూరు – అనంతపురం పరిధిలో జలజీవన్ మిషన్ కింద పైప్లైన్ పనులు పది రోజుల్లోగా వేగవంతంగా చేపట్టాలన్నారు. మైనర్ ఇరిగేషన్ పరిధిలో ఆర్ఆర్ఆర్ కింద 27 పనులు మంజూరు కాగా, ఐదు పనులు పూర్తి కాగా, మిగిలిన అన్ని పనులను గ్రౌండ్ చేసి పూర్తి చేయాలని ఆదేశించారు. ఆయా ఇంజనీరింగ్ శాఖల ఆధ్వర్యంలో జరుగుతున్న పనులను త్వరితగతిన పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. టైం లైన్ ప్రకారం అన్ని పనులను ఆయా శాఖల అధికారులు పూర్తి చేయడంపై క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు మానిటర్ చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్.అండ్.బి ఎస్ఈ మురళీకృష్ణ, పిఆర్ ఎస్ఈ సుబ్బరాయుడు, ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఈ కె.శ్రీనివాసులు, మైన్స్ ఎడి ఆదినారాయణ, హెచ్.ఎల్.సి ఎస్ఈ సుధాకర్ రావు, సీపీఓ బాలాజీ నాయక్, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు పనిచేయాలి

## జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్

**అంకుశం ప్రతినిధిపుట్టపర్తి,ఆగస్టు,28:** శుక్రవారం కలెక్టరేట్ లోని వీడియో కన్ఫారెన్స్ హాల్ నందు పుట్టపర్తిలో జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎస్పీ అధ్యక్షతన జిల్లా రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో జిల్లాలో రహదారి ప్రమాదాల నివారణ, ప్రమాదకర ప్రాంతాల గుర్తింపు, రహదారి భద్రతా చర్యలు, స్కూల్ జోన్‌లలో భద్రత మరియు ద్విచక్ర వాహనదారుల హెల్మెట్ వినియోగంపై విస్తృతంగా సమీక్ష నిర్వహించారు. గత రోడ్ సేఫ్టీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాల అమలుపై సమీక్ష చేపట్టారు. మల్లపల్లి, పాపిరెడ్డిపల్లి ప్రాంతాల్లో చేపట్టిన రహదారి భద్రతా పనుల గురించి సంబంధిత అధికారి గిడ్డయ్య,డిఇ వివరించారు. ఆయా ప్రాంతాల్లో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయడం, రోడ్ సైనేజీలు ఏర్పాటు చేయడం, రోడ్ మార్కింగ్స్ మరియు పెయింటింగ్ పనులు చేపట్టడం జరిగినట్లు తెలిపారు. రోడ్డు ప్రమాదాల్లో గాయపడి ఆసుపత్రులకు వచ్చే కొంతమంది బాధితులు ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలను వెల్లడించకుండా చికిత్స తీసుకుని వెళ్లిపోతున్నట్లు వైద్య శాఖ అధికారులు సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. దీంతో రోడ్డు ప్రమాదాలకు సంబంధించిన వాస్తవ గణాంకాలు సక్రమంగా నమోదు కావడం లేదని పేర్కొన్నారు. ప్రమాదాల కారణంగా ఆసుపత్రులకు వచ్చే బాధితుల వివరాలను సరిగ్గా నమోదు చేసి, అవసరమైన సమాచారాన్ని సంబంధిత శాఖలకు





అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని స్కూల్ జోన్‌లలో రహదారి భద్రతా చర్యలను సమగ్రంగా పరిశీలించాలని జిల్లా విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. స్కూల్ జోన్‌ల వద్ద అవసరమైన హెచ్చరిక బోర్డులు, స్పీడ్ బ్రేకర్లు, జీబ్రా క్రాసింగ్స్, రోడ్ మార్కింగ్స్ మరియు ఇతర భద్రతా ఏర్పాట్లను పరిశీలించి నివేదిక సమర్పించాలని డిఇఒ సూచించారు. ద్విచక్ర వాహనదారులు రోడ్డు ప్రమాదాల్లో అధికంగా గాయపడడం మరియు ప్రాణాలు కోల్పోవడం జరుగుతున్న నేపథ్యంలో హెల్మెట్ వినియోగాన్ని తప్పనిసరిగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎస్పీ అధికారులను ఆదేశించారు. ద్విచక్ర వాహనం నడిపే ప్రతి ఒక్కరూ ప్రమాణాలకు అనుగుణమైన హెల్మెట్ ధరించేలా అవగాహన కల్పించడంతో పాటు, పోలీస్ వారి ద్వారా క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలని సూచించారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాలు మరియు ప్రాణనష్టాన్ని తగ్గించేందుకు పోలీస్, రవాణా, =ఒడీ, చీనాూ×, వైద్య ఒ ఆరోగ్య, విద్యాశాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎస్పీ సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో డిటిఓ కరుణ సాగర్, పోలీసు, రవాణా (=ూూ), జాతీయ రహదారుల సంస్థ (చీనాూ×), రహదారులు ఒ భవనాలు (=ఒడీ), పంచాయతీరాజ్, అ=ూణ (ఇంటిగ్రేటెడ్ రోడ్ యాక్సిడెంట్ డేటాబేస్), వైద్య మరియు విద్యాశాఖలకు చెందిన ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సీమ ప్రాజెక్టులకు నీళ్లివ్వకుంటే శ్రీశైలం ప్రాజెక్ట్ వద్ద ఆందోళన

**వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి స్పష్టీకరణ....**

**అంకుశం న్యూస్,అనంతపురం, ఆగస్టు 28 :** రాయలసీమలో సాగు సంక్షోభం నెలకొందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి అన్నారు. శ్రీశైలం నుంచి రాయలసీమ ప్రాజెక్టులకు నీటిని తరలించకుండా చంద్రబాబు ద్రోహం చేస్తున్నారని మండిపడ్డారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే రైతులతో కలిసి శ్రీశైలం ప్రాజెక్ట్ వద్ద ఆందోళన చేస్తామని హెచ్చరించారు. శుక్రవారం వైసీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా కరువు పరిస్థితులున్నాయని, మరీ ముఖ్యంగా రాయలసీమలో దుర్భిక్ష పరిస్థితి నెలకొందన్నారు. రాయలసీమలోని అన్ని ప్రాజెక్టులు శ్రీశైలం మీదే ఆధారపడి ఉన్నాయని తెలిపారు. కరువు పరిస్థితులను ఎదుర్కొనే విషయంలో కూటమి ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని విమర్శించారు. ఈ ఖరీఫ్ సీజన్‌లో రాయలసీమలో పంటల సాగు విస్తీర్ణం గణనీయంగా తగ్గిపోయిందన్నారు. అనంతపురం జిల్లాలో 55 శాతం, శ్రీసత్యసాయి జిల్లాలో 48 శాతం, వైఎస్ఆర్ కడప జిల్లాలో 31 శాతం, అన్నమయ్య జిల్లాలో 13 శాతం, చిత్తూరులో 23 శాతం మాత్రమే పంటలు సాగయ్యాయని తెలిపారు. రాయలసీమ వ్యాప్తంగా 47 శాతం లోటు వర్షపాతం నెలకొందన్నారు. ఇక భూగర్భ జలాలు గత ఏడాదితో పోల్చితే అడుగంటిపోయాయని తెలిపారు. అనంతపురం జిల్లాలో 16 నుంచి 20 మీటర్లకు, శ్రీసత్యసాయి జిల్లాలో 20 మీటర్లకు, కడప జిల్లాలో 13 మీటర్లు, అన్నమయ్య జిల్లాలో 16 మీటర్లకు భూగర్భ జలాలు పడిపోయాయని తెలిపారు. తాగు, సాగునీటికే కాకుండా పశు గ్రాసం కొరత ప్రారంభమైందని, ఇప్పటికే రాయలసీమలో 75 శాతం పాల ఉత్పత్తి తగ్గిపోయిందని చెప్పారు. నీటి వనరులను సద్వినియోగం చేసుకోవడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమవుతోందని మండిపడ్డారు. శ్రీశైలంలో పూర్తి స్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా ప్రస్తుతం 874.30 అడుగులు ఉన్నాయన్నారు. ఇలాంటి తరుణంలో శ్రైశైలం నుంచి తెలంగాణ ఎడాపెడా విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నా సీఎం చంద్రబాబు పట్టించుకోవడం లేదన్నారు. శ్రీశైలానికి ఇన్‌ఫ్లో 13,171 క్యూసెక్కులు ఉంటే విద్యుత్ ఉత్పత్తికి తెలంగాణకు ఔట్‌ఫ్లో 26,114 క్యూసెక్కులుగా వెళ్తోందని, ఇదే పరిస్థితి కొనసాగితే మరో రెండు వారాల్లోనే శ్రీశైలం నీటిమట్టం 854 అడుగులకు పడిపోతుందన్నారు. ఇదే విషయాన్ని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రెస్‌మీట్ పెట్టి చెబితే ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు బాధ్యతారాహిత్యంగా వ్యాఖ్యలు చేశారన్నారు. శ్రీశైలంలో తెలంగాణ విద్యుత్ ఉత్పత్తి చేసిన నీళ్లు నాగార్జున సాగర్‌కే వస్తున్నాయి.. కృష్ణా డెల్టాకు ఇస్తున్నామని చెప్పడం సరికాదన్నారు. తాము నాగార్జున సాగర్‌కు, కృష్ణా డెల్టాకు



వ్యతిరేకం కాదని, అదే సమయంలో రాయలసీమకు న్యాయం చేయాల్సిన అవసరం ఉందన్నారు. పట్టిసీమ నుంచి కృష్ణా డెల్టాకు నీళ్లు ఇస్తున్నారని గుర్తు చేశారు. ఇప్పటికే 30 టీఎంసీలను పట్టిసీమ నుంచి అందించారని తెలిపారు. శ్రీశైలం నుంచి విద్యుత్ ఉత్పత్తి కోసం నీళ్లు తరలించుకుంటూ పోతే 10 రోజుల్లో నీటి మట్టం 854 అడుగులకు చేరుకుంటుందని చెప్పారు. అదే పరిస్థితి వస్తే పోతిరెడ్డిపాడు ద్వారా నీళ్లు ఇచ్చే అవకాశం ఉండదని తెలియజేశారు. 834 అడుగులకు పైన ఉంటేనే అనంతపురం జిల్లాకు హంద్రీనీవా నుంచి నీళ్లు కూడా వచ్చే పరిస్థితి ఉంటుందన్నారు. ప్రస్తుతం శ్రీశైలంలో నీటిమట్టం 874 అడుగులే ఉన్న విషయాన్ని పరిగణలోకి తీసుకుని విద్యుత్ ఉత్పత్తిని నిలిపివేయాలన్నారు. అదేవిధంగా తుంగభద్ర డ్యాం పరిధిలోని హెచ్ఎల్ఎంసీ, నార్త్, సౌత్ కెనాల్, జీబీసీ పరిధిలో ఆరుతడి పంటలకు నీళు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తన శిష్యుడు రేవంత్‌రెడ్డి కోసం రాయలసీమ ప్రయోజనాలను చంద్రబాబు తాకట్టుపెడుతు న్నారని, అందులో భాగంగానే శ్రీశైలం నుంచి విద్యుత్ ఉత్పత్తి పేరుతో నీళ్లు వదులుతున్నారని విమర్శించారు.

**మంత్రి అచ్చెన్న వ్యాఖ్యలు అవగాహన రాహిత్యం**

పంటల బీమాకు సంబంధించి వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు చేసిన వ్యాఖ్యలు ఆయన అవగాహనరాహిత్యానికి నిదర్శనమని అనంత వెంకటరామిరెడ్డి అన్నారు. వైఎస్ జగన్ సీఎం అయ్యాక ఉచిత పంటల బీమాను అందుబాటులోకి తెస్తే కూటమి అధికారంలోకి రాగానే ఆ పథకాన్ని నిలిపివేశారని అన్నారు. పంటల బీమా కింద 2019--2024 మధ్య వైఎస్ జగన్ హయాంలో రాష్ట్ర వ్యాప్తంగా 54.55 లక్షల మంది రైతులకు ఏకంగా రూ.7,802 కోట్ల మేర పరిహారాన్ని అందజేసి ఆదుకున్నామని గుర్తు చేశారు. పంట నష్టపరిహారంగా ఐదేళ్లలో రూ.3,261 కోట్ల ఇన్‌పుట్ సబ్సిడీ అందించామని తెలిపారు. కూటమి అధికారంలోకి వచ్చాక రైతులకు భరోసా ఇవ్వలేని పరిస్థితులు ఉన్నాయన్నారు. ఈ ఖరీఫ్‌లో సాగు చేసిన పంటలన్నీ ఎండిపోతున్నాయని, సాగుకు సన్నద్ధమై పంటలు వేయలేని రైతులకు ఎలా న్యాయం చేస్తారో చెప్పాలని ప్రశ్నించారు. వాతావరణం అనుకూలించని నేపథ్యంలో రైతులందరికీ బీమా పరిహారం, ఇన్‌పుట్ సబ్సిడీ అందించాలని డిమాండ్ చేశారు. పశుగ్రాసం కొరత తీర్చడం కోసం బోర్లలో నీరున్న రైతులకు డబ్బులు అందించి వాటి పరిధిలో పశుగ్రాసం సాగయ్యేలా చూడాలన్నారు. ఉద్యానపంటలకు రక్షక తడులు అందించాలని డిమాండ్ చేశారు. కరువు, రైతుల కష్టాలు, సాగునీటి సమస్యలపై వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రశ్నిస్తే మీరు ఏం చేశారంటూ ఎదురు ప్రశ్నిస్తున్నారని, ఇప్పుడు మీరు ఏం చేస్తారో చెప్పే బాధ్యత మంత్రులకు లేదా? అని ప్రశ్నించారు. రాయలసీమ ప్రాజెక్టులకు నీరు ఇవ్వకపోతే రైతాంగంతో కలిసి శ్రీశైలం ప్రాజెక్ట్ వద్ద ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఇప్పటికే రైతులు ఎక్కడికక్కడ ఆందోళనలు చేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. రాయలసీమ చంద్రబాబుకు రాజకీయంగా జీవితం ఇచ్చినా ఆయన ఈ ప్రాంతానికి మేలు చేయడం లేదన్నారు. తక్షణం ఉన్నతాధికారులతో కలిసి విజయవాడలో ఐఏబీ (ఇరిగేషన్ అడ్వయిజరీ బోర్డ్) సమావేశం నిర్వహించాలన్నారు. ఈనెల 30వ తేదీన అనంతపురం వస్తున్న చంద్రబాబుకు ఇక్కడి పరిస్థితులు వివరించి ఆయన సమక్షంలోనే సమావేశం పెట్టుకోవాలని జిల్లా ప్రజాప్రతినిధులకు సూచించారు.

## రాఖీ పండుగ సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్‌కు శుభాకాంక్షలు తెలిపిన బ్రహ్మకుమారిలు,మహిళలు



**అంకుశం న్యూస్,కదిరి,ఆగష్టు:28:** రాఖీ పండుగ సందర్భంగా కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ కార్యాలయంలో బ్రహ్మకుమారిలు,మహిళలు ఎమ్మెల్యే ని కలిసి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ,రాఖీ పండుగ అన్నాచెల్లెళ్ల ఆత్మీయ అనుబంధానికి, ప్రేమాభిమానాలకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు.తనపై ఆప్యాయతతో రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపిన బ్రహ్మకుమారిలు,మహిళలకు ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ప్రతి అక్కా చెల్లెమ్మ సుఖసంతోషాలతో,ఆయురారోగ్యాలతో జీవించాలని,వారి కుటుంబాల్లో ఎల్లప్పుడూ ఆనందం వెల్లివిరియాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.రక్షాబంధన్ పర్వదినం సందర్భంగా నియోజకవర్గ ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## ఆత్మకూరులో డ్రగ్స్ రహిత సమాజం కోసం మాస్ అవేర్‌నెస్ ర్యాలీ



**అంకుశం క్రైమ్ న్యూస్ అనంతపురం ఆగస్టు 28** డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా ఆత్మకూరు పోలీస్ ఒ జిల్లా ఈగల్ సెల్ ఆధ్వర్యంలో ఆత్మకూరు మండల కేంద్రంలో ఈరోజు మాస్ అవేర్‌నెస్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో జిల్లా ఈగల్ సెల్ సబ్-ఇన్‌స్పెక్టర్ బి. హనుమంతు, ఆత్మకూరు పోలీస్ స్టేషన్ సబ్-ఇన్‌స్పెక్టర్ లక్ష్మణ్ రావు, పోలీస్ సిబ్బంది, 5 పాఠశాలలకు చెందిన విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ప్రజలకు గంజాయి మరియు ఇతర మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పిస్తూ, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, యువత డ్రగ్స్‌కు బానిస కాకుండా ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని సందేశం అందించారు. అలాగే మాదకద్రవ్యాల విక్రయం, వినియోగం లేదా అక్రమ రవాణాకు సంబంధించిన సమాచారం ఎవరికైనా తెలిసినట్లయితే ఈగల్ టోల్‌ఫ్రీ నంబర్ 1972 కు సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు. సమాచారం అందించే వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. "డ్రగ్స్ వద్దు -- ఆరోగ్యకరమైన భవిష్యత్తు ముద్దు" అనే నినాదంతో ర్యాలీ నిర్వహించి, డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

## వరి వద్దు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసుకోండి శాస్త్రవేత్తలు సంపత్ కుమార్ విజయ్ శంకర్ బాబు



**బుక్కరాయ సముద్రం అంకుశం న్యూస్** రైతులు వరి పంటను సాగు చేసుకోవద్దని ప్రత్యామ్నాయ పంటలు ఉలవ రాగులు కొర్ర పంటలను సాగు చేసుకోవాలని శాస్త్రవేత్తలు సంపత్ కుమార్ విజయ శంకర్ బాబు పేర్కొన్నారు శుక్రవారం ఉదయం వ్యవసాయ పరిశోధన కేంద్రం రేకులకుంట గ్రామం నందు శిక్షణ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో డాక్టర్ సంపత్ కుమార్, విజయ్ శంకర్ బాబు మాట్లాడుతూ ఎల్ నీనో సందర్భంగా జిల్లాలో వర్షాలు తక్కువగా పడతాయ న్నారు. రైతులు ప్రస్తుత వర్షాభావ పరిస్థితులకు అనుగుణంగా పంటలు సాగు చేసుకోవాలన్నారు. నీరు అవసరం అగు వరి మెరప పంటలను సాగు చేయకూడదన్నారు ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు నారాయణస్వామి జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సాలు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తేనేటి విందుకు హాజరైన హిందూపురం పార్లమెంట్ సభ్యులు

**అంకుశం న్యూస్,పెనుగొండ,ఆగస్టు:28** పెనుకొండ నియోజకవర్గం,సోమందేపల్లి తొగటవీర క్షత్రియ సంఘం అధ్యక్షుడు సిసిహరి ఆహ్వానం మేరకు వారి నివాసంలో తేనేటి విందుకు హాజరైన హిందూపురం పార్లమెంట్ సభ్యులు బి కె పార్థసారధి,యువ నాయకుడు బి.కె సాయి కళ్యాణ్.ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

